తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
06 జనవరి 2025
పేజీలు : 08

# సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చాలి

- సిపిఎం ప్రధాన కార్యదర్శి వెంకట్రాంరెడ్డి



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని ధర్నా సెంటర్ దగ్గర 25వ రోజు సమగ్ర శిక్ష ఉద్యోగులతో పాటు వారి పిల్ల లు కూడా తమ నిరసనను తెలిపారు. ఈ కార్యక్రమానికి సీపీఎం నారాయణపేట జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిద్ధిస్తే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ వ్యవస్థ ఉండదని అందరిని పర్మినెంట్ చేస్తా మన్న టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించితెలంగాణకు 10సంవత్సరాలు ముఖ్య మంత్రిగా పరిపాలించిన కేసీఆర్పట్టించుకోలేదన్నారు. ప్రజాపాలన అంటు న్న ప్రస్తుత ముఖ్యమంత్రి గారైన వీరి సమస్యలు పరిష్కరించాలని డిమాం డ్ చేసారు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వా లన్న సుప్రీంకోర్టు తీర్పును కూడా పాలకులు అపహస్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారుతక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగులను చర్చలకు పిలవాలి.వారిని విద్యశాఖలో విలీనం చేసి వారిని తక్షణమే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## అర్జున్ పట్ల విద్యార్థికి జిల్లా స్థాయిలో కవితా రచనలో బహుమతి



**చేర్యాల, జనవరి 05, (జనంసాక్షి):** శ్రీవాణీ సాహిత్య పరిషత్ వారు జిల్లాలో నిర్వహిం చిన బాలల కథా రచన పోటీలో చేర్యాల మండలంలోని అర్జున్ పట్ల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న టీ.విష్ణు వర్ధన్, గురువు రామచంద్రమూర్తి శిక్షణలో కథా, కవితా రచనలో తన ప్రతిభను చాటుతున్నాడు.జిల్లా సిద్దిపేటలో జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో విష్ణు వర్ధన్ ఈ బహుమతి కార్యక్రమానికి ముఖ్య అతిథి కాసర్ల నరేష్ రావు, ఎర్రోజు వెంకటేశ్వర్లు హాజరై వారి చేతుల మీదుగా బహుమతి అందుకున్నాడు. గురువు మూర్తిని కూడా సన్మానించారు. నిర్వాహకులు విద్యార్థిని ఉపాధ్యాయులు శ్రీనివాస రావు, యశోద సుదర్శన్ రెడ్డి, గంగప్రసాద్, కులకర్ణి, సరిత, రజిత, షాదుల్ల అభినందించారు. తోటి విద్యార్థు లు ప్రశంసలు అందచేసారు. విద్యార్థులను చదువుతో బాటు విద్యేతర విషయా ల్లో తీర్చి దిద్దుతున్నా మూర్తిని స్టాఫ్ తల్లిదండ్రులు గ్రామస్తులు అభినందించారు.

## సంపులో పడి యువరైతు మృతి



**బిజినేపల్లి, జనవరి 5, (జనంసాక్షి):** మండల పరిధిలోని వడ్డేమాన్ గ్రామానికి చెందిన యువ రైతు గుంటి బంగారయ్య (38) ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి మృతి చెందాడు. రోజువారీగా పొలం దగ్గర ఉన్న సంపులో మోటారు ఆన్ చేసేందుకు వెళ్లగా మోటారు నడవలేదు. దీంతో ఆ మోటారును సరిచేసే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి సంపులో పడిపోయాడు. అతడికి ఈత రాకపోవడంతో మృతి చెందారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు సంతానం ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# సేవా దృక్పథంతో న్యాయ సేవలు అందించాలి

- జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** క్షేత్రస్థాయి లో ఇబ్బందులు, అవమానాలు ఎదురైన చిత్తశుద్ధితో సేవా దృక్పథంతో న్యాయ సేవలు అందించేందుకు తమ వంతు బాధ్యతగా పనిచేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ అన్నారు.ఆదివారం జాతీయ న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి శ్రీ మహమ్మద్ అబ్దుల్ రఫీ సూచనల మేరకు జిల్లా కోర్టు ఆవరణలోని సమావేశ మందిరంలో బాలల హక్కులు, చట్టాల అమలు, రక్షణ, సంరక్షణ వంటి అంశాలపై చైల్డ్ ఫ్రెండ్లీ కమిటీ సభ్యులకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు బాల్యవి వాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల చట్టాలు వంటి అంశాలపై పలు సూచ నలు, సలహాలు ఇచ్చారు. స్నేహపూర్వకమైన బాలల న్యాయ సేవల పథకం-2024 ప్రకారం బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అంద రిపై ఉందన్నారు. అనంతరం న్యాయ మూర్తిరాలు నారాయణపేట జిల్లాలో ఏర్పాటు వంటి చైల్డ్ ఫ్రెండ్లీ స్కీం న్యాయ సేవలు విభాగం యొక్క బాధ్య తలను, 2025 సంవత్సరం మొత్తం చేపట్టాల్సిన కార్యక్ర మాల పట్టికను ఆ విభాగం ద్వారా ప్యానెల్ లాయర్స్, పారా లీగల్ వాలంటీర్స్‌కీ ఎలాంటి పనులు చేయాలి, చట్టం అమలు కోసం కేంద్రం, రాష్ట్ర, స్థానిక సంస్థలకు నిర్దిష్ట బాధ్యతలను నిర్దేశిస్తుందన్నారు.డిస్టిక్ చైల్డ్ ప్రొటె క్షన్ ఆఫీసర్ తిరుపతయ్య, డిఫెన్స్ కౌన్సిల్స్ కే లక్ష్మీపతి గౌడ్ డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరి, కమిటీ మెంబర్స్ రఘువీర్ యాదవ్, పిఎల్‌విస్ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ చట్టపరమైన పాలసీ పరమైనటువంటి ఫ్రేమ వర్క్‌లో భాగంగా ఈరోజు రాజ్యాంగపరమైన నిబంధనలో రాజ్యాంగంలో పిల్లల కోసం పొందుపరి చినటువంటి ఆర్టికల్స్‌ని, చట్టబద్ధ నిబంధనలో బాల్యవివాహాల నిషేధ చట్టం-2006 , చట్టంలో పొందు పరచినటువంటి బాల్యవివాహాల నిరోధక అధికారులకు సంబంధిం చినటువంటి సమాచారం శిక్షణ కార్యక్ర మంలో చెప్పడం జరిగింది. బాల కార్మిక వ్యవస్థ నిర్మూ లన చట్టము-1986 గురించి వివరించారు. పాలసీ




ఫ్రేమ్ వర్క్‌లో భాగంగా నేషనల్ పాలసీ ఫర్ చిల్డ్రన్-2013, మిషన్ వాత్సల్య స్కీం -2022 గురించి చెప్పడం జరిగింది. న్యాయ సలహా మండలికి, ఏదైనా నేరంలో సాక్ష్యంగా ఉన్న బాలలకు మరియు తల్లిదండ్రులు జైలు శిక్ష అనుభవిస్తున్నటువంటి వారి పిల్లలకు జిల్లా న్యాయ సేవ విభాగం ఏ విధంగా వారికి న్యాయ సేవలు అందించాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ మూర్తురాలు, కమ్యూనిటీ మొబైలిజషన్ ఆఫీసర్, రాజేం దర్, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ తిరుపతయ్య, డిఫెన్స్ కౌన్సిల్స్ కే లక్ష్మీపతి గౌడ్ మరియు న్ నాగేశ్వరి, కమిటీ మెంబర్స్ ప్యానల్ అడ్వకేట్లు పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# నర్వలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నర్వ, జనవరి 5, (జనంసాక్షి): నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం (1986-87 పదవ తరగతి బ్యాచ్) చిన్ననాటి మధుర అనుభూతులు 38 సంవత్సరాల తర్వాత మళ్ళీ గుర్తుచేసుకున్నారు. సహచర మిత్రులతో నర్వ బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి మిత్రులందరికీ విందు ఏర్పాటు చేశారు. విందు పూర్తి అయ్యాక ఒకరి గురించి ఒకరు చర్చించుకున్నారు. ఏదైనా అవసరం వస్తే నేను అండగా ఉంటానని లక్ష్మీకాంత్ రెడ్డి స్నేహితులకు భరోసానిచ్చారు. బాల్యం చాలా విలువైనదని గుర్తు చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో సోషల్ టీచర్ శ్రీ సుందరయ్య, సైన్స్ టీచర్ శ్రీ సంజన్న, మాథ్స్ టీచర్ శ్రీ కృష్ణయ్య, తెలుగు టీచర్స్ శ్రీ బ్రమ్మయ్య, శ్రీ కురుమూర్తి, సహచర తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 2న పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్

- నిర్వాహకులు షేర్ కృష్ణారెడ్డి



మక్తల్, జనవరి 05, (జనంసాక్షి): 2024 25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుతున్న తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల కోసం ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ ఈ విద్యా సంవత్సరానికి గాను ఫిబ్రవరి 2వ తేదీ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శేర్ కృష్ణారెడ్డి తెలిపారు. గత 22 సంవత్సరాలుగా జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయుటకు ఈ టాలెంట్ టెస్ట్ నిరాటంకంగా నిర్వహిస్తున్నట్లు దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి సంవత్సరం ఈ టెస్ట్ విజయవంతంగా నిర్వహించుటకు అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాభిమానులు పూర్తి సహకారం అందిస్తున్నారని ఈ సహకారం ఇలాగే కొనసాగాలని కోరారు. ఈ టెస్టును సద్వినియోగం చేసుకునేలా విద్యార్థులను ప్రోత్సహించాలని ప్రతి పాఠశాల ఉపాధ్యాయ బృందానికి ఆయన విన్నవించారు. ఈ టెస్ట్ ప్రతి సబ్జెక్టు నుండి 25 ప్రశ్నలతో మొత్తం 150 మల్టి పుల్ ఛాయిస్ ప్రశ్నలను, 150 మార్కులతో నిర్వహిస్తున్నట్లు జిల్లా టాపర్లుగా నిలిచిన వారికి నగదు బహుమతులు, పాఠశాల టాపర్లుగా నిలిచిన వారికి ప్రోత్సాహక బహు మతులు ఇస్తున్నట్లు తెలిపారు.

# జనంసాక్షి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ద్యాప నిఖిల్ రెడ్డి



ఉర్కొండ, జనవరి 5, (జనంసాక్షి): మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదారం మాజీ సర్పంచ్ ద్యాపా నిఖిల్ రెడ్డి చేతుల మీదుగా జనం సాక్షి దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకమైనదని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ సమస్యల పరిష్కరించుటకు పత్రికలు పనిచేయాలని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో జనంసాక్షి దినపత్రిక మరింత పేరు ప్రఖ్యా తలు దక్కుతాయని జనంసాక్షి దినపత్రిక అభివృద్ధి సాధించి ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని ఉర్కొండ మండల జనంసాక్షి రిపోర్టర్ జహంగీర్ మియాకు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆదినారాయణ, స్థానిక రిపోర్టర్లు సందీప్ కుమార్, భాస్కర్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

- సంగారెడ్డిలో ఇంటింటికి సీపీఎం విరాళాల సేకరణ
- సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 05, (జనంసాక్షి): సంగారెడ్డిలో జరిగే సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. ఆదివారం సంగారెడ్డిలో సీపీఎం మెగా విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసే ఉద్యమాల రథసారధి సిపిఎం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. మహాసభలకు ప్రచారంలో ప్రజల్లో మంచి స్పందన లభిస్తుందని అన్నారు. మహాసభకు సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు, రాష్ట్ర నాయకులు హాజరు కానున్నారని తెలిపారు. జనవరి 25న జరిగే బహిరంగ సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సీపీఎం నాయకులు అశోక్, మహేష్, విఠల్, మల్లారెడ్డి, చంద్రయ్య, రమేష్, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

# హామీ మేరకు రైతు భరోసా 15 వేలు ఇవ్వాలి

- బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మ్యాకల్ భీమ్




కృష్ణ, జనవరి 05, (జనంసాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ లో ఇచ్చిన మేరకు రైతులకు పెట్టుబడి సహాయంగా రైతు భరోసా ఎక రానికి 15 వేలు ఇచ్చి హామీ నెరవేర్చాలని కృష్ణ మండల బిఆర్ఎస్ యువ నాయకుడు మ్యాకల్ భీమ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎన్నికల్లో 15 వేలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఇప్పుడు ఎకరానికి 12 వేలు ఇస్తామని చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. చిత్త శుద్ధి ఉంటే ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారమే ఎకరాకు 15 వేలు ఇచ్చి 63 లక్షల మంది రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన కౌన్సిలర్ యు. మహేష్



నారాయణపేట జిల్లా బ్యూరో,జనవరి 05, (జనంసాక్షి):మండలంలోని చిన్న జట్రం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ను చిన్న జట్రం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా నారాయణపేట తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్, అంబేద్కర్ జాతర జిల్లా అధ్యక్షులు యు.మహేష్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల నుండి మెరుగైన శారీరక, మానసిక ఆరోగ్యం ప్రయోజనాలు ఉన్నాయి. శారీరక ఆరోగ్యం మాత్రమే కాదు క్రీడలు ఆడటం వలన మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది క్రీడలు, ఆటల యొక్క ఉత్తమ ప్రయోజనాల్లో ఇది ఒకటి. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నగేష్, తిమ్మయ్య రాజు, నరేందర్, చంటి, అశోక్, అరుణ్, భారత్, వెంకీ, తదితరులు పాల్గొన్నారు.


# అచ్చంపేటలో అధిక ధరలకు మద్యం అమ్మకాలు




అచ్చంపేట, జనవరి 05, (జనంసాక్షి): పట్టణంలోని ఎంపిక చేసిన మద్యం దుకాణాలలో మద్యం ధరలు ఎంఆర్పి కంటే అధికంగా అమ్ముతున్నారని మద్యం ప్రియులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం లింగాల రోడ్‌లో గల మణికంఠ వైన్స్‌లో ఒక బ్రాండ్ కు సంబంధించిన క్వార్టర్ కొనుగోలు చేయగా ఎమ్మార్పీ రేటు కంటే ఐదు రూపాయలు అదనంగా తీసుకున్నారని బాధితుడు తెలిపాడు. తాము క్వాటర్‌కు ఐదు రూపాయలు ఆఫ్‌కు పది రూపాయలు ఫుల్‌కు 20 రూపాయలు ఎమ్మార్పీ కంటే అదనంగా వసూలు చేస్తామని ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో మద్యం ప్రియులను దబాయిస్తున్నారని ఆయన వాపోయారు. ఇట్టి విషయాన్ని సంబంధిత అధికారులు పట్టించుకోకుండా ఉంటే వినియోగదారుల పోరాన్ని ఆశ్రయి స్తానని బాధితులు తెలిపారు. ఇట్టి విషయంపై ఎక్సైజ్ ఎస్సై సతీష్ కుమార్ ను వివరణ అడగగా తాను బయట ఉన్నానని అచ్చంపేటకు వెళ్లి షాపులను పరిశీలిస్తానని పేర్కొన్నారు.

# చరిత్రలో నిలిచిపోనున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం

- డీసీసీబీ చైర్మెన్ ఎం విష్ణువర్ధన్ రెడ్డి



వనపర్తి, జనవరి 05, (జనంసాక్షి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం రాజకీయ చరిత్రలో సువర్ణాధ్యాయంగా నిలిచిపోనున్నదని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మెన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి అభివర్ణించారు. అన్నదాతల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు రైతులకు అన్ని విధాలుగా లబ్ధి చేకూరుస్తున్నాయని అన్నారు. ఆదివారం ఆయన వనపర్తిలో విలేకరులతో మాట్లాడారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం రైతు భరోసాను రూ. 12 వేలకు పెంచిందన్నారు. గత ప్రభుత్వం కేవలం రూ.10 వేలు రైతు బంధు ఇచ్చి చేతులు దులుపుకుందని విమర్శించారు. అంత కంటే ఎక్కువగా రైతు భరోసా పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఏడాది ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులందరికీ పెట్టు బడి సాయం చెల్లించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఎలాంటి షరతుల్లేకుండా సాగుకు యోగ్యమైన భూములు ఎన్ని ఎకరాలున్నా అన్నింటి పంట పెట్టుబడి ఇస్తామనడం సాహసోపేత నిర్ణయం అన్నారు.గత ప్రభుత్వం చెల్లించినట్లుగా రాళ్లు, రప్పలు, రోడ్లు, రహదారులకు, రియల్? ఎస్టేట్? వెంచర్లకు రైతు భరోసా నిలిపివేయడంతో నిజమైన రైతన్నలకు న్యాయం జరుగుతుందన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నాటికి 75 సంవత్సరాలు పూర్తి అవుతాయని, అందుకే ఈ రిపబ్లిక్ డే ఉత్సవాలను పురస్క రించుకుని అదే రోజు నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయనున్నట్లు డీసీసీబీ చైర్మెన్ విష్ణువర్ధన్ రెడ్డి వెల్లడించారు. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమం చేపట్టిం దని, దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుపేద వ్యవసాయ కూలీ కుటుం బాలను ఆర్థికంగా అదు కునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేలు నగదు ఆర్థిక సహాయం అందజేయున్నట్లు ఆ యన పేర్కొన్నారు. ఎంతో కాలంగా ఎదురు చూ స్తున్న కొత్త రేషన్ కార్డుల జారీకి శ్రీకారం చుట్టడం అభినం దనీయమని ఆయన కొనియాడారు.

# సమాచార బోర్డుపై పేరు మార్చిన అధికారులు

• "జనంసాక్షి" వార్త కథనానికి స్పందన




**మల్దకల్, జనవరి 5, (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 బోర్డుపై అప్పిలేటి అధికారి శ్రీనివాసరావు పేరును పేపర్ కాగితంపై రాసి బోర్డుపై అతికించారు. సమాచార బోర్డుపై అప్పిలేట్ అధికారి పేరు మారలేదని వార్త జనంసాక్షి కథనాన్ని గత నెల 23న ప్రచురించింది. అధికారులు స్పందించి సమాచార బోర్డుపై అప్పిలేటి అధికారి పి శ్రీనివాసరావు పేరును స్టిక్కర్ అతికించారు.

# కేటీఆర్‌ను కలిసిన పలువురు మాజీ ప్రముఖులు



**వనపర్తి, జనవరి 05, (జనంసాక్షి):** బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామా రావును మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగి రెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, దేవ రకద్ర మాజీ ఎమ్మెల్యే, ఆల వెంకటే శ్వర్ రెడ్డి ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కలిశారు. బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి, రావుల చంద్రశేఖ రరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రములో ప్రధాన ప్రతిపక్షనేతలపై అధికార కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న అరాచక, అవినీతి, నిర్బంధ పాలనను ఎప్పటికప్పుడు నిలదీస్తూ ప్రజల పక్షాన పోరాడుతున్నారని కేటీఆర్ ను అభినందించారు. అదే సమయములో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు నూతన ఉత్తేజాన్ని, ఆత్మస్థై ర్యాన్ని కలిగిస్తూ పార్టీని కొత్త పుంతలు తొకిస్తున్న నాయకత్వం తీరు స్ఫూర్తిదాయకం అని అన్నారు. రాబోవు కాలంలో కెటిఆర్ నాయక త్వములో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పార్టీ మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. నిర్బంధాలు ఎన్ని విధించినా తాము మాత్రం ప్రజల పక్షాన నిలబడి వారి శ్రేయస్సును కోరుకుం దామని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైన బాలబాలికలు



**మక్తల్, జనవరి 05, (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ నరసింహులు ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 4న మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ నుండి కొత్త గార్లపల్లి రోడ్డులో 10 కి.మీ రోడ్డు స్పీడ్ సైకిల్ పోటీలు నిర్వహించి నైపుణ్యతను ప్రదర్శించిన 7 మంది బాలికలను 6 మంది బాలురను రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ సైకిలింగ్ పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. రాష్ట్ర స్థాయి సైకిలింగ్ పోటీలకు ఎంపికైన బాలబాలికలకు ప్రధాన కార్యదర్శి బి.గోపాలం మెడల్స్, హెల్మెట్స్, క్రీడా దుస్తులు అందజేసి అభినందించారు. రాష్ట్ర స్థాయి సైకలింగ్ పోటీలకు ఎంపికైన బాలబాలికలు ఈనెల 6 నుండి 8 వరకు హైదరాబాద్ కీసరలో జరుగు రాష్ట్ర స్థాయి సైకిల్ పోటీలలో పాల్గొంటారని బి.గోపాలం తెలిపారు. రాష్ట్రస్థాయి సైకిలింగ్ పోటీలకు ఎంపికైన బాలబాలికలను డిఓఎస్ఓ వెంకటేష్, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి నర్సింలు, ఆఫీస్ ఇంచార్జ్ సాయినాథ్, పీడీలు విష్ణువర్ధన్, నరేష్, ఈశ్వర్, రాకేష్, మీనా కుమారి, అభినందించారు.

# సిపిఐ పటిష్టతతో కష్టజీవుల బతుకులు బాగు



**వనపర్తి టౌన్, జనవరి 05, (జనంసాక్షి):** సిపిఐ పటిష్టతతోనే కష్టజీవుల బతుకులు బాగుపడతాయని, పార్టీలో చేరాలని సిపిఐ పట్టణ కార్యదర్శి జె.రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఐ వనపర్తి పట్టణ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పానగల్ మండలం కేతేపల్లికి చెందిన 94 ఏళ్ల సిపిఐ వృద్ధనేత పి.కిష్టయ్య భగత్ సింగ్ నగర్‌లో ప్రారంభించారు. జయమ్మకు పార్టీ సభ్యత్వం అందించి రుసుము సేకరించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి జె.రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ మాట్లాడారు. 1925 డిసెంబర్ 26న సిపిఐ ఆవిర్భవించి 100 ఏళ్ళు అవుతుందన్నారు. అధికారంలోకి రాకపోయినా ప్రజల పక్షాన ఎర్ర జెండా పోరాటం వల్లే సజీవంగా ఉందన్నారు. రైతులకు రుణమాఫీ, పేదలకు భూముల పంపిణీ, నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఆసరా పింఛన్లు రేషన్ కార్డులు సిపిఐ పోరాట ఫలితంగానే లభించాయన్నారు. రైతులకు గిట్టుబాటు ధర, కార్మికులకు కనీస వేతనం, వ్యవసాయ కూలీలకు కనీస కూలీ కోసం పోరాడుతోందన్నారు. సిపిఐ పోరాటంతోనే కూలీలకు ఉపాధి హామీ పథకం తెచ్చారన్నారు. ప్రజా పాలనలో స్వీకరించిన కొన్ని పోయినట్లు ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో తేలిందని, సర్వేలో వారిని పరిగణలోకి తీసుకోవాలన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిట్టుబాటు ధరకు చట్టబద్ధత కోసం ఢిల్లీలో పంజాబ్ రైతుల చేస్తున్న పోరాటానికి మద్దతు పలికారు. కార్మికులు కర్షకులు కూలీలు, ఉద్యోగులు మహిళలు సిపిఐ సభ్యత్వం స్వీకరించి సమస్యల పరిష్కారానికి పోరాడాలన్నారు. వృద్ధ నేత కిష్టయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి కళావతమ్మ, నాయకులు లక్ష్మీనారాయణ, చిన్న కురుమన్న, జయమ్మ, శిరీష, జ్యోతి, రవి పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్‌లో సత్తా చాటిన జిల్లా క్రీడాకారులు

- మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో జిల్లా కార్యదర్శి : ఎడ్మ శ్రీను యాదవ్





**అచ్చంపేట, జనవరి 05, (జనంసాక్షి):** గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో నాగర్ కర్నూల్ జిల్లా క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఎడ్మ శ్రీను యాదవ్ తెలిపారు. 30 సంవత్సరాల నుండి 90 సంవత్స రాల పైబడిన విభాగాలలో 20 మంది క్రీడాకారులు పాల్గొని 8 పతకాలు సాధించారని అన్నారు.

**గెలుపొందిన క్రీడాకారుల వివరాలు**

30 సంవత్సరాల విభాగంలో శివ కుమార్ 5 కిలోమీటర్ల నడకలో బంగారు పతకం, హ్యామర్ త్రో లో రజత పతకం,35 సంవత్సరాల విభాగంలో రాందాస్ 5 కిలోమీటర్ల నడకలో రజత పతకం, 10 కిలోమీటర్ల పరుగు పందెంలో రజత పతకం, బాలరాజు 5 కిలోమీటర్ల నడకలో కాంస్య పతకం, 40 సంవత్సరాల పైబడిన విభాగంలో లక్ష్మణ్ ట్రిపుల్ జంప్‌లో రజత పతకం, ఆంజనేయులు జావెలిన్ త్రోలో కాంస్య పతకం, 45 సంవత్సరాల పైబడిన విభాగంలో అంబోజు అనీల్ కుమార్ 800 పరుగు పందెంలో బంగారు పతకం సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలలో పతకాలు సాధించిన క్రీడాకారులను మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు. వైస్ ప్రెసిడెంట్ వడ్ల కమలాకర్, జాయింట్ సెక్రెటరీలు పరశురాముడు, సుభాషిణి, రాజన్ గౌడ్, కోశాధికారి బిక్షపతి, లీగల్ అడ్వైసర్ కర్నాటి శ్రీనివాసులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ఫిదా మధ్య తరగతి వర్గాలకు వరం

• తూముకుంట కాంగ్రెస్ నాయకులు



**వీపనగండ్ల, జనవరి 05, (జనంసాక్షి):** వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట గ్రామానికి చెందిన కేశపాగ రవి ఇటీవల గుండె వ్యాధితో బాధపడుతూ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 1,50,000 రూపాయలను రవి తండ్రి అయిన కేశపాగ కురుమయ్యకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పేద మధ్యతరగతి చెందినవారు అనారోగ్యం పాలైనప్పుడు కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవడానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిదని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసినందుకు కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాంబాబు నాయుడు, పలుచ రామన్ గౌడ్, రాజగోపాల్, చిన్న రాంబాబు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం చారిత్రాత్మకం

- భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల ఆర్థిక చేయుత
- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి బ్యూరో, జనవరి 05, (జనంసాక్షి):** అన్న దాతల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు రైతులకు అన్ని విధాలుగా లబ్ధి చేకురుస్తున్నాయని వనపర్తి ఎమ్మె ల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం, రైతు భరోసాను రూ 12 వేలకు పెంచిందన్నారు. గత ప్రభుత్వం కేవలం రూ.10 వేలు రైతు బంధు ఇచ్చిందని అంతకంటే ఎక్కువగా రైతు భరోసా పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఏడాది ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులందరికీ పెట్టుబడి సాయం చెల్లించా లని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఎలాంటి షరతుల్లేకుండా వ్యవసాయ యోగ్యమైన భూముల న్నింటికీ ప్రతీ ఎకరానికి రైతు భరోసా చెల్లింపు జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం చెల్లించినట్లుగా రాళ్లు రప్పలు, రోడ్లు రహదారులకు, రియల్? ఎస్టేట్? వెంచర్లకు రైతు భరోసా నిలిపివేయడంతో నిజమైన రైతన్నలకు న్యాయం చేకూరుతుందన్నారు. ఈ నెల 20వ తేదీలోగా ఈ అనర్హులను గుర్తించి తొలగించే ప్రక్రియను ప్రత్యేక అధికారుల బృందం చేపడుతుందన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నాటికి 75 సంవత్సరాలు పూర్తి అవుతాయని ఈ రిపబ్లిక్ డే ఉత్సవాలను పురస్కరించుకుని అదే రోజు నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయనున్నట్లు చెప్పారు. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభు త్వం వినూత్న కార్యక్రమం చేపట్టిందని, దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలను, ఆర్థికంగా అదుకునేందుకు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేలు నగదు ఆర్థిక సహాయం అందజేయున్నట్లు తెలిపారు.

# కార్మికుల నెత్తురుతో పుట్టింది ఎర్ర జెండా

• సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి



**సిద్దిపేట టౌన్, జనవరి 05, (జనంసాక్షి):** స్వాతంత్ర ఉద్యమంలో సీపీఐ ఎంతో పోరాటం చేసి, కార్మికుల రక్తంతో పుట్టింది ఎర్ర జెండా అని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అధ్యక్షతన వహించారు. ఈసందర్భంగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. సీపీఐ శత జయంతి ఉత్సవాలు దేశ వ్యాప్తంగా జరుగుతున్నాయని తెలిపారు. సీపీఐ 99ఏండ్లుగా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొందన్నారు. దేశం కోసం వేలాది మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. రాజ్యాంగాన్ని అమలు చేయాలని సీపీఐ కోరుతుంది. కానీ నేటి పాలకులు అమలు చేయడంలేదని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం మతోన్మాదంతో ప్రజలను విచ్ఛిన్నం చేస్తుందని ధ్వజమెత్తారు. కార్మికుల నెత్తురుతో పుట్టుకొచ్చింది ఎర్రజెండా అన్నారు. మోడీ జమిలి ఎన్నికలు అని ముందుకు వస్తున్నాడన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల కనుసైగలలో పనిచేస్తుందని అన్నారు. సాగు చేయనీ భూములకు రైతు భరోసా ఇవ్వవద్దని ఆయన అన్నారు. రెవెన్యూ శాఖను మొదట ప్రక్షాళన చేయాలని సూచించారు. గత ప్రభుత్వం ఇచ్చిన హక్కుదారు పాస్ బుక్ ఉన్న కూడా పేదల భూములను కబ్జాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పెదల్లకు వ్యతిరేకంగా పనిచేసిందని విమర్శించారు. ధరణి పేదల పాలిట శాపంగా మారిందన్నారు. గుట్టలకు కూడా పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. ప్రభుత్వ భూములు పేదలకు చెందాలన్నారు. కొత్త రెవెన్యూ చట్టం ద్వారా అయినా రైతుల హక్కులను పక్కాగా తేల్చండని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. సీపీఐ పార్టీ ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ పోరాటం చేస్తుందన్నారు. సర్వ శిక్ష ఉద్యోగుల డిమాండ్ న్యాయమైందని, వెంటనే ప్రభుత్వం స్పందించాలని సూచించారు. హమాలీ కార్మికుల డిమాండ్‌పై జీఓ విడుదల చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, సీపీఐ కార్యవర్గ సభ్యులు గడిపే మల్లేష్, కిష్టపురం లక్ష్మణ్, అందే అశోక్, కనుకుంట్ల శంకర్, యెడల వనేశ్, పోతిరెడ్డి వెంకట్ రెడ్డి, శివలింగు కృష్ణ, ఈరి భూమయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్దన్, సంగెం మధు, రామగళ్ల నరేష్, పొన్నబోయిన మమత, వేల్పుల ప్రసన్న కుమార్, బన్సీలల్, కొమ్ముల భాస్కర్, మిట్టపల్లి సుధాకర్, బోనగిరి రూపేష్, కత్తుల భాస్కర్ రెడ్డి, బెక్కంటి సంపత్, కర్నాల చంద్రం, జనగాం రాజ్ కుమార్, తవుసుపల్లి భిక్షపతి, ఆరిఫ్ పాల్గొన్నారు.

# సమాన హక్కులుంటేనే మహిళల సాధికారత సాధ్యం

• ఐద్వా నేతల డిమాండ్



**వనపర్తి, జనవరి 05, (జనంసాక్షి):** మహిళలు అన్ని రంగాల్లో సాధికారత సాధించాలంటే వారికి సమాన హక్కులు కల్పించాలని పలువురు ఐద్వా మహిళా నేతలు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. జాతీయ అంతర్జాతీయ దినోత్సవాల సందర్భాల్లో మాత్రమే మహిళలకు సాధికారత కల్పిస్తున్నామని పాలకులు ఉపన్యాసాలు ఇవ్వడమే తప్పా అందుకోసం తగిన సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదని దెప్పి పొడిచారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వీరనారి ఐలమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. గత శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు జిల్లా కమిటీ వర్క్ షాప్, వ్యాసరచన పోటీలు, ఐద్వా రంగం సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. చివరి రోజైన ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ గర్ల్స్ మేనేజ్మెంట్ హాస్టల్‌లో వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి, జిల్లా కార్యదర్శి ఏ. లక్ష్మి వర్క్ షాప్‌ను ఉద్వేషించి మాట్లాడుతూ సభ్యత్వాన్ని ప్రోత్సహించడానికి ఏర్పాటు చేశామని, వివిధ వర్గాల మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని వివిధ అభిప్రాయాలను పంచుకున్నారని వెల్లడించారు. మహిళా సమస్యల పరిష్కరించడానికి, సమాజంలో వారి పాత్రను బలోపేతం చేయడానికి దోహద పడుతుందని అన్నారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు గద్వాల సాయిలీల మాట్లాడుతూ మొట్ట మొదటితొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మూడు రోజుల పాటు వివిధ అంశాలపై సెమినార్ నిర్వహించామని అన్నారు. సావిత్రి పూలే యొక్క జీవిత చరిత్ర గొప్పదని, ఆమె చేసిన త్యాగాలు, మరిచిపోలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సహాయ కార్యదర్శి ఉమా, రేణుక, కవిత రాణి, పావని, సుశీల, శోభ, రంజని, కాలనీ వాసులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇది ప్రజా పాలన కాదు, దగా పాలన : బిజెపి విమర్శ



**కృష్ణ, జనవరి 05, (జనంసాక్షి):** గత సంవత్సర కాలంగా అధికారంలో కొనసాగుతున్న రేవంత్ రెడ్డి సర్కారు సావు కబురు సల్లగా చెప్పినట్లు, మా ఆర్థిక పరిస్థితి ఏమి బాగాలేదు అర్థం చేసుకోండని సిఎం రేవంత్ రెడ్డి అనడం ప్రజలను దగా చేయడమేనని ఇది ప్రజాపాలన కాదు సగా పాలన అని నిరూపితం అయిందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సోంశేఖర్ గౌడ్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాస్‌లు, నల్లే నర్సప్ప, దండు రాఘవేంద్ర అన్నారు. ఆదివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో ప్రతిపక్షంలో ఉన్న రేవంత్ రెడ్డి రైతు బంద్ మూడు సీజన్లకు ఇవ్వాలని అడిగి, మేము అధికారంలోకి వస్తే ఎకరాకు 7,500 ఇస్తామని, సంవత్సరానికి 15,000 రూపాయలు ఇస్తామని కనబడ్డ ప్రతి గుడి మీద ప్రమాణం చేసి సంవత్సరకాలంగా గడిచాక రెండు సీజన్ల డబ్బులు ఎగురగొట్టి, ఇప్పుడు ఖజానాలో డబ్బులు లేవని 15,000 రూపాయలు ఇవ్వలేము, 12,000 రూపాయలు ఇస్తామని మాట మార్చడం విడ్డూరంగా ఉందని అన్నారు. రేవంత్ రెడ్డి, దగా పాలనను చూసి తెలంగాణ రైతాంగం కర్రు కాల్చి వాత పెట్టాలని చూస్తోందన్నారు. రెండు లక్షల రుణ మాఫీ చేయ లేదు? కౌలు రైతులకు 12,000 ఏమైందనీ, మహిళలకు 2,500, ఆటోవాలాకు 1,000 ఊసేలేదన్నారు, డిగ్రీ పూర్తయిన విద్యార్థినులకు స్కూటీలేమైనవనీ, కళ్యాణ లక్ష్మీ కిం దతులం బంగారమేదనీ ప్రశ్నించారు? వృధాప్య పింఛన్లు 4,000లకు పెంపు, డబుల్ బెడ్ రూముల ఇల్లు ఎక్కడ పోయిందని, 24 గంటల కరెంట్ ఎప్పుడొస్తుందో, ఎప్పుడు పోతుందో తెలువద న్నారు. దొడ్డు వడ్లకు బోనస్ ఎందుకివ్వలేదనీ ఆర్థిక వ్యవస్థ పైన అవగాహన లేకుండా ఇష్టా రాజ్యంగా హామీలు, గ్యారంటీలు ఇస్తామని అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కారుకు ప్రజలు స్థానిక ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు డీకే కిష్టప్ప, నారాయణ బట్, ఎంపీటీసీ కొంకల్ వెంకటేష్, శంకరయ్య శెట్టిబి శంకరప్ప, పాల్గొన్నారు.

# హోరా హోరీగా సెక్రటేరియట్ ఉద్యోగ సంఘం ఎన్నికలు

• ప్రధాన కార్యదర్శిగా ప్రేమ్ నాయక్ విజయం



**ఉర్కొండ, జనవరి 05, (జనంసాక్షి):** మండలంలోని మారుమూల రెడ్యతాండ నుంచి తెలంగాణ రాష్ట్రం డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ సెక్రటేరియట్ ఉద్యోగ సంఘం ఎన్నికల్లలో ప్రధాన కార్యదర్శిగా భారీ మెజార్టీతో విజయం సాధించిన జరుపులావత్ ప్రేమ్‌కు మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు ఆదివారం రోజు రాష్ట్ర సెక్రటేరియేట్‌లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యమమే తన ఊపిరిగా పెట్టుకొని విద్యార్థి దశ నుంచి ఏబీవీపీ విద్యార్థి నాయకుడిగా అనేక పోరాటాలు చేసి, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషిస్తూనే గ్రూప్ 2 ఉద్యోగం సాధించి రాష్ట్ర సచివాలయంలో ఉద్యోగం చేస్తూ గత ప్రభుత్వంలో బంగారు తెలంగాణ భాగమై, ఇప్పుడు ప్రజా పాలనలో భాగంగా పనిచేస్తూ సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు నిర్వహించాలని 10 సంవత్సరాలు పోరాటం చేసి ఇప్పుడు తెలంగాణ ఏర్పాటై 10 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా జరిగిన ఉద్యోగ సంఘ ఎన్నికలలో ప్రేమ్ భారీ మెజారిటీతో విజయం సాధించడం పట్ల మండలంలోని వివిధ పార్టీలను ప్రజాప్రతినిధులు మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

# జిల్లా షూటింగ్ బాల్ ప్రధాన కార్యదర్శిగా ఎస్.రమేష్ కుమార్



**మఖ్తల్, జనవరి 05, (జనంసాక్షి):** పట్టణ కేంద్రంలోని సాయిజ్యోతి ఉన్నత పాఠశాల పిఈటి, జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడాకారుడు ఎస్ రమేష్ కుమార్‌ని రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు బి.గోపాలం రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు, నారాయణపేట్ జిల్లా షూటింగ్ బాల్ ప్రధాన కార్యదర్శిగా ఎస్ .రమేష్ కుమార్‌ను నియమించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. రమేష్ కుమార్ చాలామంది క్రీడాకారులను రాష్ట్ర జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు పంపినందుకు ఎల్లవేళలా క్రీడలకు సేవలు అందిస్తున్నందుకు ఆయనను షూటింగ్ బాల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు బి.గోపాలం తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రమేష్ కుమార్ గోపాలంకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రోడ్ ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తికి ఎంజెఆర్ ఆర్థిక సహాయం



**ఉర్కొండ, జనవరి 5, (జనంసాక్షి):** మండలంలోని ఇప్పపహడ్ గ్రామానికి చెందిన బైండ్ల లక్ష్మయ్య, గతవారం రోజుల క్రితం రోడ్ ప్రమాదంలో గాయాలపాలయ్యారు. ప్రస్తుతం ఉస్మానియా ఆసుపత్రి హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నారు. విషయాన్నీ గ్రామ బిజెపి నాయకుల ద్వారా తెలుసుకున్నా బిజెపి రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూలు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ వెంటనే స్పందించి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం బిజెపి గ్రామ అధ్యక్షుడు రాములు ద్వారా కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఆర్థిక సహాయం అందించడం పట్ల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కానుగుల బుచ్చయ్య, దుబ్బ రాములు, నారన్ సుందర్ రెడ్డి, కొండా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ పథకం నిరుపేదల పాలిట వరం



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 5, (జనంసాక్షి):** సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదల పాలిట వరమని సిడిసి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, ఏడు పాయల మాజీ డైరెక్టర్ బాగా రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ రాజ గౌడ్ అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామంలో ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం ఆయా లబ్ధిదారులకు అందజేశారు. చెక్కులు అందజేసిన వారిలో సిడిసి చైర్మన్ మాజీ నరేందర్ రెడ్డి, ఏడుపాయలు డైరెక్టర్ మాజీ బాగా రెడ్డి, పిఎస్‌సిఎస్ వైస్ చైర్మన్ రాజా గౌడ్, సొసైటీ డైరెక్టర్లు మల్లేష్, సోమ నర్సింలు, పచ్చడి విఠల్ రెడ్డి, రత్నయ్య, శ్రీను, శ్రీకాంత్, వెంకట్, బిఆర్ఎస్ కార్యకర్తలు కలిసి దిబ్బనూరు నర్సింలుకి 23,500, పందుల దుర్గేష్ 18000, బాణావత్ గీత 11500,గల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.

# కొల్చారంలో మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 5, (జనంసాక్షి):** మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారంలో మున్నూరు కాపు సంఘం 2025 సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. మున్నూరు కాపు సంఘం జిల్లా కోశాధికారి చౌరిగారి లక్ష్మీ నర్సింలు పటేల్ ఆద్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న తిరుమలయ్య స్వామి గుడి ఆవరణలో నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరించారు. సంఘ పెద్దలు, నాయకులు దేవన్నగారి శేఖర్ పటేల్, జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు తిమ్మన్నగారి శ్రీధర్ పటేల్, సీనియర్ జర్నలిస్ట్‌లు చౌరిగారి నాగభూషణం పటేల్, పట్లోరి వెంకటేశం పటేల్, సంఘ పెద్దలు ఆకుల సిద్దిరాములు పటేల్, చౌరిగారి కిషన్ పటేల్, చౌరిగారి సంతోష్ పటేల్, పెద్దపురం అశోక్ పటేల్, చౌరిగారి భాస్కర్ పటేల్, చౌరిగారి ప్రవీణ్ పటేల్ పాల్గొన్నారు.

# వట్టెం వెంకన్న సన్నిదిలో త్రిదండి దేవనాథ జీయర్ స్వామి ప్రత్యేక పూజలు



**బిజినేపల్లి, జనవరి 5, (జనంసాక్షి):** మండలంలోని వట్టెం వెంకన్న స్వామి ఆలయంలో త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి ధనుర్మాసం పురస్కరించుకొని స్వామికి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన జీయర్ స్వామిని ఆలయ ధర్మకర్తలు, అర్చకులు పూర్ణకు భంతో స్వాగతం పలికారు. ధనుర్మాసంలో స్వామి, అమ్మవార్లకు శాస్త్రోక్తంగా భక్తిశ్రద్దలతో పూజలు చేస్తే విశేష ఫలితం దక్కుతుందని భక్తులకు వివరించారు. అనంతరం ఉమ్మడి జిల్లా వికాస తరంగిణి సభ్యుల సమావేశంలో పాల్గొని వికాస తరంగిణి ఆధ్వర్యంలో భవిష్యతులో చేపట్టబోయ్యే కార్యక్రమాలను, విధులను సభ్యులకు వివరించారు. దేవాలయ దర్మకర్త సందడి ప్రతాప్ రెడ్డి, సభ్యులు గుబ్బ సత్యనారాయణ, తూం రవీందర్ రెడ్డి ఉన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట, జనవరి 5, (జనంసాక్షి):** సిద్దిపేట రూరల్ రాఘవాపూర్ గ్రామంలో కోదాది దేవదాస్ ఇటీవలే బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించిన విషయం తెలుసుకొని మాజీ మంత్రి హరీష్ రావు ఇంటికి వచ్చి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి అండగా ఉంటానని ధైర్యంగా ఉండాలని చెప్పారు. కొన్ని నెలల క్రితమే ఉస్మానియా యూనివర్సిటీలో ఎకనామిక్స్‌లో డాక్టరేట్ పట్టా కూడా పొందారు. ప్రొఫెసర్ అవుదామనుకున్నాడు ఇంతలోనే ఇలా జరగడం బాధాకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మా రెడ్డి రవీందర్ రెడ్డి, ఎంపీపీ శ్రీదేవి చందర్రావు, గ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతి, యువజన విభాగం అధ్యక్షులు సంపంగి శ్రీకాంత్, కంతుల రమేష్, అశోక్ గౌడ్, పిట్ల రాకేష్ పాల్గొన్నారు.

# స్నేహబంధమా.. చెరగనీకుమా..!

- శ్రీవాణి విద్యా నికేతన్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 05, (జనంసాక్షి):** స్నేహబంధం.. చెరగనికుమా అంటూ పూర్వ విద్యార్థులు సమ్మేళనం ఏర్పాటు చేసుకొని అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా అల్లాదుర్గం శ్రీవాణి విద్యానికేతన్ పాఠశాలలో 2003- 2004 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు. వీరంతా 22 ఏళ్ల తరువాత తాము చదువుకున్న పాఠశాలకు ఏదో చేయాలని తమకు చదువులు చెప్పిన గురువులను స్మరించుకోవాలని ఆదివారం పూర్వ విద్యార్థులంతా కలిసి జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోతిరెడ్డిపల్లిలో శివ బ్యాంకెట్ హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఒకరికొకరు ఎంతో ఆప్యాయంగా పలుకురించు కోవడంతోపాటు తాము చదువుకున్న పాఠశాలలో తీపి గుర్తులను ఒకసారి నెమరువేసుకుని మురిసిపోయారు. సమావేశంలో ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, కరస్పాండెంట్, మల్లప్ప, ఉపాధ్యాయులు ఆనంద్, శ్రీనివాస్, ఈశ్వరయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బండల మల్లన్న జాతర మహోత్సవం



**పటాన్చెరు, జనవరి 5, (జనంసాక్షి):** మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ కేతకి రేణుక ఎల్లమ్మ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన స్వామి వారి కళ్యాణ మహోత్సవం, జాతరలో ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు జాతరలు ప్రతీక అన్నారు. నియోజకవర్గంలో నూతన దేవాలయాలతో పాటు పురాతన ఆలయాల జీర్ణోద్ధారణకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, గూడెం పల్లవి విక్రమ్ రెడ్డి, మల్లేష్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలతో "వెలుగుతున్న వేణుగోపాలస్వామి దేవాలయం"



**చేర్యాల, జనవరి 05, (జనంసాక్షి):** ధనుర్మాసంలో భాగంగా 21వ రోజు స్థానిక వేణుగోపాలస్వామి దేవాలయంలో రోజు రోజుకు పెరుగుతూ ఉన్న భక్తులతో గుడి తిరుమలను తలపిస్తుంది. ఆదివారం గోదా అనే అక్షరాల రూపంలో కూచుని గోదా దేవికి ద్రవిడ ప్రబంధ సేవాకాలం తిరుప్పావై పాశురా విన్నపం గోదా అష్టోత్తరం పొంగలి నివేదనలు వైదిక సంప్రదాయంలో నిర్వహించారు. రోజుకో వైవిధ్య పూజలు వస్త్రాలతో అమ్మవారు మహిళా భక్తులు భజన సంకీర్తనలతో గ్రామం అంతా ఉదయం నుండే జై శ్రీమన్నారాయణ నామస్మరణతో మారు మోగుతుంది.

# బైబిల్ క్విజ్‌లో సంగారెడ్డి క్లస్టర్‌కు ఫస్ట్ ప్రైజ్



**కొండాపూర్, జనవరి 5, (జనంసాక్షి):** సిఎస్ఐ చర్చ్ మెదక్ మహా దేవాలయం వంద సంవత్సరాల వజ్రోత్సవాల సెలబ్రేషన్‌లో భాగంగా వెస్లీ చర్చ్ ముషీరాబాద్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో మెదక్ డిసిసిలో నిర్వహించినటువంటి బైబిల్ క్విజ్ ఎగ్జామ్‌లో సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని క్లస్టర్ తొగర్ పల్లి ఫాస్టేట్ సండే స్కూల్ టీచర్ పి.అరుణ్ కుమార్, మొదటి బహుమతి గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం మెదక్ చర్చి మహాదేవాలయంలో బహుమతి అందజేశారు.

# పండుగ సాయన్న రాష్ట్రస్థాయి సేవా వార్డ్‌కు నర్సింలు ముదిరాజ్ ఎంపిక



**నిజాంపేట్, జనవరి 5, (జనంసాక్షి):** పండుగ సాయన్న రాష్ట్రస్థాయి సేవా వార్డ్‌కు నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండలం బాచుపల్లికి చెందిన గాండ్ల నర్సింలు ముదిరాజ్ ఎంపికైనారు. బషీరబాగ్ ప్రెస్ క్లబ్ చైతన్య వేదికలో పండుగ సాయన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం పండుగ సాయన్న రాష్ట్రస్థాయి సేవా అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత గాండ్ల నరసింహులు ముదిరాజ్ మాట్లాడుతూ రాజధాని లోనే కాకుండా ప్రతి గ్రామము, మండలాల, జిల్లాల నుండి ముదిరాజ్ చైతన్యమై యువత ముందుకు వస్తే ప్రతిదీ సాధిస్తామని మన హక్కులను సాధించడానికి యువత చైతన్యం కావాలని తెలియజేశారు.

# మరియంపూర్‌లో.."ఐదుగురు పేకాట రాయుళ్లపై కేసు నమోదు"..!

**న్యాల్ కల్, జనవరి 05, (జనంసాక్షి):** మండలంలోని మరియంపూర్ గ్రామంలో పేకాట రాయుళ్లపై కేసు నమోదు చేసినట్లు హద్దునూర్ ఎస్సై చెల్లా రాజశేఖర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం నమ్మదగిన సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో కలిసి గ్రామంలోని శివకుమార్ "టీ" కొట్టులో.. ఐదుగురు పేకాట ఆడుతుండగా గుర్తించి పట్టుకున్నారు. వారి వద్ద నుండి 52 పేక ముక్కలతో పాటు రూ:4310 నగదును స్వాధీనం చేసుకొని పేకాటాడుతున్న ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మండలంలో ఎక్కడైనా, ఎవరైనా పేకాటాడితే సహించేది లేదని, అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పేకాట రాయుళ్లను ఎస్సై హెచ్చరించారు.

## జిల్లా సైన్స్ ఫెయిర్‌లో మూడు ప్రైజెస్‌తో ప్రతిభ చాటిన శివ శివాని హై స్కూల్ ఆణిముత్యాలు



**మానవపాడు, జనవరి 5, (జనంసాక్షి):** తమ యొక్క ప్రతిభతో అన్ని రంగాలలో సత్తా చాటిన అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలో శాంతినగర్ శివ శివాని హై స్కూల్ ఆణిముత్యాలు.. ఒకటి కాదు రెండు కాదు, ఏకంగా మూడు స్థానాలను కైవసం చేసుకున్న శివ శివాని హై స్కూల్ విద్యార్థులు. అలంపూరు నియోజకవర్గం పరిధిలోని వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని.. శాంతినగర్ లోని శివ శివాని హై స్కూల్ విద్యార్థులు తమ యొక్క ప్రతిభతో ఈ సంవత్సరం జరిగిన జిల్లా సైన్స్ ఫెయిర్‌లో తమ సత్తా చాటుకున్నారు. ట్రాన్స్‌పోర్ట్ అండ్ కమ్యూనికేషన్ ఎగ్జిబిట్ విభాగంలో తులసి రాఘవేంద్ర మూడో స్థానంలో,చిత్రలేఖనంలో మొదటి స్థానంలో 8వ తరగతి చదువుతున్న తులసి రాఘవేంద్ర, మరియు వ్యాసరచన పోటీల్లో పదో తరగతి చదువుతున్న టి శివ మొదటి స్థానము లో నిలవడం జరిగింది. తమ యొక్క అద్భుతమైన ప్రతిభను చాటుకుని పోటీలలో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ జీవన్ ఈశ్వరి, ప్రిన్సిపాల్ జీవన్ శ్యాంసుందర్, పాఠశాల విద్యార్థులను అభినందించడం జరిగింది. అలాగే అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి, విద్యార్థిని, ఉపాధ్యాయ, కుటుంబ సభ్యులందరికీ,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపరచి, ఎవరికి ఏ ఇబ్బంది కలిగిన మా స్కూల్ యజమాన్యం ఎప్పటికీ సహకరిస్తుందని స్కూల్ ప్రిన్సిపాల్ శ్యాంసుందర్ ఆదివారం ఒక ప్రకటన తెలిపారు.

## ఆలయాలను సందర్శించుకున్న డిఎస్‌పి





**గద్వాల నడిగడ్డ, జనవరి 5, (జనంసాక్షి):** గద్వాలలో డిఎస్పీగా బాధ్యతలు చేపట్టేందుకు వచ్చిన మొగులయ్య ముందుగా అలంపూర్ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయాలు దర్శించి అక్కడ అభిషేకములు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికారు. తీర్థ ప్రసాదాలు అందజేసి శేష వస్త్రాలతో వారిని సత్కరించారు. వీరితోపాటు సిఐ రవిబాబు, ఇటిక్యాల ఎస్ఐ,అలంపూర్ ఏఎస్ఐ తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిఎస్పి మొగులయ్య బీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ ఈవో రామన్ గౌడ్, అర్చకులు మారుతి ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో పూజలు నిర్వహించి స్వామి వారి శేష వస్త్రం బహుకరించారు.

## జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో అమరవాయి పాఠశాల ద్వితీయ బహుమతి



**మల్దకల్, జనవరి 5, (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాలలో రెండు రోజుల పాటు జరిగిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2024-25లో మ్యాథమెటికల్ మోడలింగ్ జూనియర్ విభాగంలో మల్దకల్ మండలం అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలవిద్యార్థులు శిరీష జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి పొందారు. ఆదివారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా మేమోంటో ప్రశంసపత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని, కేటీ దొడ్డి ఎంఈఓ వెంకటేశ్వరరావు, పాఠశాల జిహెచ్ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కదిరే శేఖర్ యాదవ్ ఆర్థిక చేయుత



**ఉర్కొండ, జనవరి 5, (జనంసాక్షి):** మండలంలోని జకినాల పల్లి గ్రామానికి చెందిన పోలే ఎల్లమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం కార్యకర్తల ద్వారా తెలుసుకున్న ఉర్కొండ మండల యూత్ వింగ్ అధ్యక్షులు కదిరే శేఖర్ యాదవ్‌వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతపం తెలిపి తక్షణ సహాయం మొత్తం 5,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులు పోలే లింగమయ్యకి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుల రాజశేఖర్, వెంకటేష్, రమేష్, కిరణ్, రాజు, రమేష్, నరేష్ దేవరాజ్, హరి కృష్ణ, యేసయ్య, బాలకృష్ణయ్య, రఘునందన్, సామేలు, జంగయ్య అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మొగుళ్ల రాజిరెడ్డి ఆర్థిక సహాయం



**చేర్యాల, జనవరి 05, (జనంసాక్షి):** చేర్యాల మండలంలోని పెద్దరాజుపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మేకల రమేష్ (35) శనివారం రాత్రి అనారోగ్యంతో హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో మృతి చెందగా విషయం తెలుసుకున్న ఐఎన్ టీయూసీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు టీపీసిసి అధికార ప్రతినిధి మొగుళ్ళ రాజిరెడ్డి వెంటనే స్పందించి తన టీం సభ్యుల చేతుల మీదుగా 5 వేల రూపాయలు అందజేశారు. భవిష్యత్తులో ఇద్దరు పిల్లల చదువుల నిమిత్తం స్కూలు ఫీజును కూడా తానే సమకూరుస్తానని హామీ ఇచ్చారు. మొగుళ్ల రాజన్న యువసేన చేర్యాల మండల నాయకులు, సోషల్ మీడియా టీం మెంబెర్స్ మేడిపల్లి చందు, ఎం.రమేష్ చారి, సొంటె రమేష్, సొంటె కిరణ్, కుల పెద్దలు అంకని స్వామి, పాపి శ్రీనివాస్, కుటుంబ సభ్యులు మేకల నర్సింలు, మేకల స్వామి, మేకల ఆనందం, చింతకింది నర్సింలు, చింతకింది ప్రసాద్ పాల్గొన్నారు.

# అపూర్వం.. ఆత్మీయం.. ఆనందం..!

- ఆత్మకూర్ పూర్వ విద్యార్థుల కలయిక
- 23 ఏళ్ల తర్వాత స్నేహితుల సమ్మేళనం
- పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకున్న పూర్వ విద్యార్థులు



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 05, (జనంసాక్షి):** పది, పదిహేను ఏళ్లు వచ్చేవరకూ ఏరా! ఒరే! అనే ఆత్మీయ పలకరింపులు వయసు పెరుగుతున్నకొద్దీ ఏమండీగా మారిపోతాయి. జీవితం వేగంగా పరుగులు పెడుతుంటే గత జ్ఞాపకాలు కరిగిపోవడం ప్రారంభం కావచ్చు. అసలు నిన్నటి గురించి ఆలోచించే తీరికే లేదు నేటి స్పీడ్ యుగానికి. అయితే 2002-2003లో సదాశివపేట మండలం లోని ఆత్మకూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకున్న 10వ తరగతి విద్యార్థులు 50 మందికి పైగా విద్యార్థులు సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని నంది కంది జాతీయ రహదారిపై ఉన్న సితారా బ్యాంకెట్ హాల్లో ఆదివారం కలుసుకున్నారు. గతాన్ని నెమరు వేసుకున్నారు. నాటి అల్లర్లను. అనుభూతులను, తోటి విద్యార్థులతో చిలిపిగా చేసిన చిలిపి చేష్టలను, ఉపాధ్యాయులను అల్లరి పెట్టిన రోజులను గుర్తుచేసుకున్నారు. పరస్పర కుశల ప్రశ్నలు వేసుకున్నారు. ఎక్కడెక్కడో జీవనోపాధికి పరుగులు తీసి, నలభై ఏళ్ళ ప్రాయం దాటాక, సుదూర ప్రాంతాలలో స్థిరపడిన వారు సైతం ఈ ఆత్మీయ సమ్మే శనానికి హాజరై చిన్నపిల్లలుగా మారిపోయారు. గత స్మృతులను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. వయసు పెరిగినప్పటికీ ఒకే చోట కలిసిన స్నేహితులు ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. సమ్మేళనానికి పూర్వ విద్యార్థులు చిరంజీవి, పవన్ కుమార్ బృందం అధ్యక్షత వహించారు. సమ్మేళనంలో పూర్వా ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, సంగమేశ్వర్, సోమలింగం, వెంకట పద్మ, రమాదేవి, మల్లేశ్వ, మోతీ సింగ్, మల్లేశం, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

**కొంతమంది పూర్వ విద్యార్థుల మనోగతం !**

**సమ్మేళనానికి హాజరవ్వడం అదృష్టం**
**పూర్వ విద్యార్థిని ఉమారాణి**

పూర్వ విద్యార్థులు కలిసి ఇటువంటి సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం అవసరం అవసరం. పూర్వ విద్యార్థులు, తమ ఉన్నతికి కారణమైన అధ్యాపకులను కలవడం అదృష్టం. ఈ సమ్మేళనం స్మృతులను ఎప్పటికీ గుర్తుంచుకుంటాం. విద్యార్థులుగా తాము చేసిన అల్లరిని గుర్తుకు తెచ్చుకుంటే సంతోషం కలిగింది.

**మాటలకందని మధురానుభూతి**
**పూర్వ విద్యార్థిని శాంతా వేణి**

చిననాటి స్నేహితులను కలుసుకోవడం మాటలకందని మధురానుభూతి. ఇదొక అదృష్టంగా భావిస్తున్నాను. స్నేహితులను కలుసుకోగానే జీవితంలో పడిన కష్టాలు మాయమయ్యాయి. స్నేహం అంటే ఇదేనని పించింది. స్వార్థానికి తావు లేనిదే స్నేహం. ఇటు వంటి అవకాశం ఎంతమందికి వస్తుంది. ఆ అదృష్టం మాకే సొంతం.

**క్రమశిక్షణ అలవడింది.. ఉన్నతంగా ఎదిగాం**
**పూర్వ విద్యార్థిని ప్రవంతి**

పాఠశాలలో పదవ తరగతి చదివిన సమయం లోనే క్రమశిక్షణ అలవడింది. జీవితంలో ఉన్నతంగా ఎదిగేం దుకు నైతిక విలువలు, బోధనా నైపుణ్యాలను ఇక్కడే అలవర్చుకున్నాం. క్రమశిక్షణకు మారుపేరుగా పాఠశాల ఉండేది. ఈ పాఠశాల ప్రాంగణంలోకి రాగానే గురువుల పాఠాలు వినిపించినట్లు అనిపించేది. కుటుంబ సభ్యులందరిని ఒకచోట కలిసిన ఆనందం కలిగింది.

**సంక్రాంతి ముందే జరుపుకున్నట్టు ఉంది**
**పూర్వ విద్యార్థిని బండారి రేణుక**

చాలా సంవత్సరాల తర్వాత కుటుంబ వాతావరణాన్ని తలపించే విధంగా ఆత్మీయ సమ్మేళ నాన్ని నిర్వహించుకోవడం ఆనందంగా ఉంది. వివిధ ప్రాంతాల్లో, అనేకరకాల ఉద్యోగాలు, వ్యాపారాలు నిర్వహిస్తున్న వారంతా కలుసుకున్నాం. సంక్రాంతి పండుగ ముందే జరుపుకున్నట్లుగా అనిపించింది. ప్రతి ఏడాది ఇలా కలుసుకుంటే బాగుంటుంది.

**ఎంతో ఆనందంగా ఉంది**
**పూర్వ విద్యార్థి భద్రయ్య స్వామి**

2002-2003లో చదువుకున్న నేస్తాల వివరాలు సేకరించడం మాకు అంత సులభం కాలేదు. ఒకొక్కరినీ పట్టుకుని మరికొంతమందిని సేకరించుకోగలిగాం. చదువుకున్న పాఠశాలలోనే ఇంతమందిని ఏళ్ల తర్వాత కలుసుకోవడం, కలిసి భోజనాలు చేయడం ఎంతో ఆనందాన్ని ఇస్తోంది. నాతోపాటు నాటి సహవిద్యార్థుల సహకారంతోనే సమ్మేళనం సాధ్యమైంది.

# కబ్జాకు గురైన.."గంగ్వార్ ఆర్టీసీ ప్రయాణికుల ప్రాంగణం"..!






**న్యాల్ కల్, జనవరి 05, (జనంసాక్షి):** జహీరాబాద్-బీదర్, అల్లాదుర్గం-మెటల్ కుంట రోడ్డు, న్యాల్ కల్ మండలంలోని ప్రధాన కూడలి గ్రామం గంగువార్. గంగ్వార్ కోడలి మీదుగా న్యాల్ కల్, జహీరాబాద్, బీదర్, నారాయణఖేడ్, మెదక్, జోగిపేట, హైదరాబాద్, తదితర పట్టణాలు, నగరాలు, మండల కేంద్రాలకు గంగ్వార్ ప్రధాన కూడలి మీదుగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రయాణికుల సౌకర్యార్థం జహీరాబాద్ డిపోకు చెందిన అధికారులు కూడలి సమీపంలో ప్రయాణికుల విశ్రాంతి భవనాన్ని నిర్మించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రయాణికుల విశ్రాంతి భవనాల నిర్వహణపై ఎంత మాత్రం దృష్టి సాధించలేకపోయారు. నిర్వహణ కొరవడి భవనం శిథిలావస్థకు, ప్రమాదకరంగా మారింది. దీన్ని ఆసరాగా చేసుకున్న కొందరు వ్యక్తులు భవనం ఎదురుగానే స్థలాన్ని ఆక్రమించి పలువురు చిరు వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. ప్రయాణికులు ఆర్టీసీ బస్సులు రాక కోసం రోడ్డుపైనే ఎండ, వాన, చలి, అని తేడా లేకుండా గంటల తరబడి పడిగాపులు కాస్తున్నారు. ఆర్టీసీ మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేయడంతో కూడలి వద్ద ప్రయాణికులు గంటల తరబడి బస్సుల రాక కోసం రోడ్డుపైనే పడిగాపులు కాస్తున్నారు. ప్రభుత్వం, ఆర్టీసీ అధికార యంత్రాంగం దృష్టి సారించి గంగువార్ కూడలి వద్ద శిథిలమై, ప్రమాదకరంగా మారిన ప్రయాణికుల ఆర్టీసీ బస్టాండ్‌ను సౌకర్యవంతంగా మార్చాలని ప్రయాణికులు కొడుతున్నారు.

# అధైర్య పడకండి అండగా ఉండి ఆదుకుంటా

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు, జనవరి 5, (జనంసాక్షి):** అధైర్య పడకండి అండగా ఉండి ఆదుకుంటామని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని గొల్ల చెరువు ప్రాంతంలో నివసిస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమీర్ తండ్రి బషీరుద్దీన్ గత రెండు రోజుల క్రితం మరణించడు. ఆదివారం మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చేరుకొని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా దొడ్డప్ప మేస్త్రి అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే ఇంటికి వెళ్ళి పరామర్శించారు.ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న, కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవాంచ నరసింహారెడ్డి



**తలకొండపల్లి, జనవరి 5, (జనంసాక్షి):** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన సురమోని అలివేలు గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు.విషయం తెలుసుకున్న తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కుటుంబ సభ్యులకు 4వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు.రైతు బీమా పథకం ద్వారా లబ్ధి చేకూర్చేందుకు సహకరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవంచ నరసింహారెడ్డి,తుమ్మ నరసింహ, ఇటముని మల్లేష్, బోళ్ళ యాదగిరి, సురేందర్ రెడ్డి, రమణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పోతుగంటి గణేష్, గిరిధర్ రెడ్డి, కుమ్మరి యాదగిరి, మల్లేష్, పురుషోత్తం, సురేష్, రాములు, రామస్వామి, శశి, భాస్కర్, శ్రీశైలం, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్య వైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 5 (జనంసాక్షి):** ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు గందే సురేష్ గుప్తా, యువజన సంఘం అధ్యక్షులుగా దండు రాహుల్ గుప్త ప్రమాణ స్వీకారం చేశారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా చంపాపేట్ సామ సరస్వతి గార్డెన్లో ఆర్యవైశ్య మహా సభ, మహిళ సభ,యువజన సంఘం,వాసవి సేవా దళ రాజకీయ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవము కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా షాద్ నగర్ పట్టణానికి చెందిన గందే సురేష్ గుప్తా షాబాద్ కి చెందిన దండు రాహుల్ గుప్తను సన్మానించారు.ఆర్యవైశ్య రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా గందే సురేష్ గుప్తా,ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులుగా దండు రాహుల్ గుప్త,కార్యదర్శిగా దోమ నరసింహ, కోశాధికారిగా నీల రవీందర్ ను గణేష్ గుప్త ప్రమాణ స్వీకారం చేయించారు. మాట్లాడుతూ ఆర్య వైశ్యుల సంక్షేమానికి, అభివృద్ధికి మనస్ఫూర్తిగా తోడ్పడతానని, సంఘల కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటాము అని తెలియజేశారు.

# వనదుర్గమ్మను దర్శించుకుని..మొక్కులు చెల్లించి

**పాపన్నపేట, జనవరి 05, (జనంసాక్షి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి వనదుర్గమ్మను దర్శించుకున్నారు. మంజీరా నదిలో పుణ్య స్నానమాచరించారు. తలనీలాలు, ఓడిబియ్యం, బోనాలు పలు మొక్కులు అమ్మవారికీ చెల్లించారు.కానుకలు హుండీలో వేశారు. అర్చకులు పార్థివ శర్మ మాతకు ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా ఆలయ ఈఓ చంద్రశేఖర్, సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు.





# జర్నలిస్టు సమస్యల పరిష్కార వేదిక టీయూడబ్ల్యూజే (ఐజేయూ)

- రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్

**పెబ్బేరు, జనవరి 5, (జనంసాక్షి):** రాష్ట్రంలోని జర్నలిస్టు సమస్యల పరిష్కార వేదిక ఐక్యమత్యాన్ని టీయూడబ్ల్యూజే (ఐజేయు) రుజువు చేస్తుందని, రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ అన్నారు. ఆదివారం పెబ్బేరు పుర పాలక కార్యాలయంలో నిర్వహించిన పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి.బాలవర్ధన్ అధ్యక్షతన జరిగిన సమావేశానికీ ముఖ్యఅతిథిగా మధు గౌడ్ హాజరై ప్రసంగించారు. వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా కొనసాగినప్పుడు ప్రైవేట్ స్కూల్స్ లో చదివే పిల్లల ఉచిత విద్య విషయంలో అప్పటి డీఈవో సుశీందరావు తో మాట్లాడి ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. అలాగే ఎంతోమంది పాత్రికేయులకు అక్రిడిటేషన్ సంబంధం లేకుండా వైద్యం కూడా ఉచితంగా అందించామని అన్నారు. వైద్య విభాగానికి ఒక ప్రధాన సభ్యున్ని కూడా జిల్లా హెడ్ క్వాటర్లో నియమించామని గుర్తు చేశారు. జర్నలిస్టులకు అందాల్సిన ఇండ్ల స్థలాల విషయంలో రాష్ట్రంలోనే పెబ్బేరు మొదటి స్థానంలో






ఉన్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. దీనికి కారణం కూడా టీయూడబ్ల్యూజే అని చెప్పారు. చిన్న చిన్న పొరపాట్లు ఏదైనా జరిగినా సరి చేసుకుని యూనియన్ ను ముందుకు నడిపించాలని సూచించారు. రాష్ట్రంలో ప్రతి సమస్యను రాష్ట్ర ప్రభుత్వంతో గళమెత్తి జర్నలిస్టులకు కావలసిన విద్య, వైద్యం, అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలపై మొదటి నుంచి కొట్లాడి ఇప్పించిన ఏకైక యూనియన్ మనదే అని పునరుద్ఘాటించారు. ప్రస్తుతం ఉన్న రాష్ట్ర నాయకులు క్షణ్ణంగా చర్చించి వర్కింగ్ జర్నలిస్టులకు అందరికీ అక్రిడిటేషన్ వచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నామని, అర్హత గల ప్రతి ఒక్కరికి కార్డులు వస్తాయని అన్నారు. ఇప్పుడు వచ్చే అక్రిడిటేషన్ కార్డులో 3 ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు. ఒక కార్డుతో అన్ని వసతులు కల్పించే విధంగా ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఎంతో కృషి చేస్తుందని రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ తెలియజేశారు. పెబ్బేరుకు తోలి నాటి నుండి ప్రాధాన్యత ఇస్తున్నామని, జిల్లాలోనే పెబ్బేరులో ప్రెస్ క్లబ్‌కు మంచి క్రమశిక్షణ ఉందని వార్తలు రాసే వారికే ప్రముఖ్యత ఇస్తూ ముందుకు తీసుకెళుతున్న ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్‌తో పాటు బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాష్ట్రం,జిల్లాలో పెబ్బేర్ సీనియర్ జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ మొట్టమొదటిసారిగా పెబ్బేరు కొచ్చిన సందర్భంగా శాలువాతో సన్మానించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.యూనియన్ జిల్లా నాయకులు ఊ షన్న, మల్యాల బాలస్వామి, పోలిశెట్టి బాలకృష్ణ, పొర్ణా రెడ్డి, ప్రశాంత్, మాధవరావు, వెంకటన్న గౌడ్, రాజు, మణ్యం, విజయ్, వహీద్, నర్సింహ రాజు, రవికాంత్, అంజి, రమేష్ శెట్టి, శ్రీనివాస్, బాలరాజు, రవీందర్ గౌడ్, గోరటి రమేష్, విజయ్ కుమార్, కిరణ్ కుమార్ గౌడ్, రాజేంద్రప్రసాద్, గోపాలకృష్ణ, పరుషరాముడు, చిరంజీవి, అతీక్, టి.జి. శ్రీకాంత్, వేణు సాగర్, వెంకటేష్ గౌడ్, కిట్టు శర్మ, నరేష్, బాలరాజు, హరీష్ గౌడ్, నారా యణ, రాజ్ కుమార్, శ్రీనివాసులు, సురేష్ పాల్గొన్నారు.